


బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్

# PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపులు

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 83 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 22 మార్చి 2024


# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

- ఎన్నికల్లో అడ్డుకునేలా కుట్ర చర్యలు
- కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- ఇసికి తెలిపినా చర్యలు శూన్యం
- బిజెపి ఎన్నికల బాండ్లపై విచారించాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం



**న్యూఢిల్లీ,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ఖాతాలను స్తంభింప చేశారని, ప్రధాని మోడీ ఇందుకు బాధ్యుడని కాంగ్రెస్ తీవ్రంగా ఆరోపించింది. ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌పై కక్షసాధింపు చర్యలకు దిగారని మండిపడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు

వివరాలు 2లో

## ఆ ఐదు స్థానాలపై
# బిఆర్ఎస్‌లో ఉత్కంఠ

- ఎటూ తేల్చుకోలేక పోతున్న గులాబీబాస్
- పోటీ చేసేందుకు పలువురు విముఖత
- అభ్యర్థుల ఎంపికపై తర్జనభర్జన
- మెదక్ స్థానంలో హరీష్‌ను నిలిపే ఆలోచన



**హైదరాబాద్,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఐదు లోక్‌సభ స్థానాల్లో అబ్యర్థుల ఎంపికలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. కొందరు పోటీకి విముఖంగా ఉండడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో అబ్యర్థుల ఎంపిక ఆలస్యం అవుతోందని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీ నేతలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజీబిజీగా ఉన్నాయి. మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు గానూ పలువురు అభ్యర్థులను ఇప్పటికే ఆయా పార్టీలు ప్రకటించేశాయి. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటికే పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించేశారు. అయితే ఐదు స్థానాలపై మాత్రం పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. మెదక్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి, హైదరాబాద్ స్థానాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ ఐదు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెండింగ్ స్థానాల అభ్యర్థుల కోసం కేసీఆర్ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నేతలు పార్టీ వీడుతుండటం కూడా అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారింది. నల్గొండ నుంచి బరిలో నిలపడానికి మొదట గుత్తా అమిత్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పరిశీలించింది. అయితే అమిత్ రెడ్డి పోటీకి నో చెప్పడంతో సైదిరెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సైదిరెడ్డి కూడా బీజేపీలోకి వెళ్లడంతో అభ్యర్థి కోసం గులాబీ బాస్ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నల్గొండ కోసం కంచర్ల కృష్ణారెడ్డి, కడారు

వివరాలు 2లో

# మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ఇక్కడ గెలిచేది సిఎం అబ్యర్థిగా గుర్తించాలి
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- మల్కాజిగిరిపై సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** మల్కాజిగిరి, కొడంగల్ తనకు రెండు కళ్లలాంటివని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం ఎన్నిక అభ్యర్థిది కాదని, ముఖ్యమంత్రిదని సీఎం అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నేతలతో సీఎం సమావేశం నిర్వహించారు. తనను సీఎంను చేసింది మల్కాజ్ గిరి గెలుపేనని గుర్తు చేశారు. అప్పుడు నాయకులు అమ్ముడు పోయినా కార్యకర్తలను భుజాలపై ఎత్తుకొని మోసి తనను ఢిల్లీకి పంపించారని అన్నారు. 2,964 బూత్ లలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారని చెప్పారు. కేసీఆర్ పతనం 2019లో మల్కాజ్ గిరి నుంచే మొదలైందని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసునుకున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాను సీఎంగా ఉన్నానంటే.. ఆ గొప్పతనం మల్కాజిగిరి కార్యకర్తలదేనన్నారు.

వివరాలు 2లో

# ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలన్నదే లక్ష్యం

## - అదే లక్ష్యంతో పనిచేస్తున్నాం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్‌పేట్ డివిజన్ లో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో లోక్ సభ ఎన్నికలకు నగారా మోగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలు దేశం కోసం జరిగే ఎన్నికలు.. నరేంద్రమోడీకి ఎంత మెజారిటీ వస్తదో నిర్దేశించే ఎన్నికలు.. ప్రస్తుతం దేశంలో భారతీయ జనతా పార్టీకి 302 స్థానాలు ఉన్నాయి.. వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు అని ఆయన చెప్పారు. ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం.. దేశంలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీని దేశ ప్రజలు నరేంద్రమోడీకి కట్టబెట్టబోతున్నారు.. దేశంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం.. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం నరేంద్రమోడీ నాయకత్వంలో నీతివంతమైన ప్రభుత్వం మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.దేశ గౌరవాన్ని పెంచాలంటే.. పేద ప్రజలకు సంక్షేమం అందాలంటే.. దేశంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలంటే మోడీనే మళ్లీ రావాలని 140 కోట్ల మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారు అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ దేశాల ముందు దేశ గౌరవాన్ని పెంచిన వ్యక్తి నరేంద్రమోడీనే.. నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సం.లుగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా దేశం కోసం ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి 17కు 17 సీట్లు గెలిపించి.. దేశంలో మూడవసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో భాగస్వామ్యులు చేయాలని కోరుతున్నాను అని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి తెలిపారు.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్ట్...



**హైదరాబాద్,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ను ఇడి అధికారులు అరెస్టు చేశారు. డిల్లీ లిక్కర్ కేసులో గురువారం రాత్రి 7 గంటల సమయంలో ఆయన నివాసంలో ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. సెర్చ్ వారెంట్ నోటీసులు ఇచ్చి రెండు గంటలపాటు సోదాలు జరిపిన ఇడి అధికారులు.. అనంతరం కేజ్రీవాల్ ను అరెస్టు చేశారు. ఇడి సోదాలు నేపథ్యంలో కేజ్రీవాల్ నివాసం దగ్గరకు పెద్ద ఎత్తున ఆప్ కార్యకర్తలు చేరుకుని ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆప్ నాయకులు, కార్యకర్తుల రావడంతో ఆయన నివాసం భారీగా పోలీసులు మోహరించారు. దీంతో కేజ్రీవాల్ ఇంటివద్ద ఉద్రిక్తత నెలకొంది. ఇక, కేజ్రీవాల్ అరెస్టును ఆప్ మంత్రులు, ఇండియా కూటమి నేతలు ఖండించారు. ప్రతిపక్షాలను భయపెట్టేందుకే కేజ్రీవాల్ ను అరెస్టు చేయించారని ఆరోపిస్తున్నారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు మోడీ పాల్పడుతున్నాడని ఆప్ మంత్రి అతిషీ విమర్శించారు. జైలు నుంచే కేజ్రీవాల్ పాలన కొనసాగిస్తారని ఆమె తెలిపింది.


# చిత్రపురి కేసులో నిజాలు బయటపెట్టాలి: ఆర్ఎస్పీ



**హైదరాబాద్,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** చిత్ర పురి సిటీలో రూ. 3 వేల కోట్ల భూదందా జరిగిందని ఆరోపణ వస్తే ఆధారాలతో స్పందించాల్సింది పోయి దౌర్జన్యంగా అక్రమ కేసు పెట్టి, సెల్‌ఫోన్‌ను సీజ్ చేయడం ఏంటి రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. అంటే కుంభకోణం బరాబర్ జరిగిందన్న మాట. దాని నుండి ప్రజల దృష్టి మరల్చుడానికే తమ యువనేత, తెలంగాణ పోరాట యోధుడు మన్నె క్రిశాంక్ ఫోన్ సీజ్ చేశారు. దీన్నే పోలీసు భాషలో అటెన్షన్ డైవర్షన్ అంటరు. ఈ గ్యాంగ్‌లు బ్యాంకుల ముందు తచ్చాడుతూ ఖాతాదారుల మీద రంగు చల్లి వాళ్ల పైసలనెత్తుకొని పారిపోతారు. ఈ గ్యాంగ్‌లు నేడు తెలంగాణలో రాజ్యమేలుతున్నవి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# 99 శాతం హామీల అమలు బూటకం

## - జగన్ ప్రకటనలపై చంద్రబాబు విమర్శలు



**అమరావతి,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** 99 శాతం హామీల అమలంటున్న జగన్ మాటలు బూటకమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఆయన ఎక్స్ వేదికగా ఏపీ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. జగన్ ప్రతిపక్ష నేతగా నాడు ఇచ్చిన 99 హామీలను ఎక్స్‌లో ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్న జగన్ రెడ్డి తన గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి అంటూ చంద్రబాబు డిమాండ్ చేశారు. 5 ఏళ్ల పదవీ కాలాన్ని విధ్వంసాలకు, కక్షా రాజకీయాలకు, దోపిడీకి వెచ్చించిన ఏకైక సీఎం జగన్ రెడ్డి

వివరాలు 2లో

## మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆనాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా.. కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి తనను దిల్లీకి పంపించారని గుర్తు చేశారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి. నాటి గెలుపు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసింది. కేసీఆర్ పతనం 2019లో మల్కాజిగిరి నుంచే మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. 100 రోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశాం. మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కావాలన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తుపాను వచ్చినట్లు గెలిచినా.. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఇప్పుడు కాంగ్రెస్ జెండా ఎగరాలి. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలవాలి. హోలీ పండగలోగా అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే. ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలి. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా చేయాలి. ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు..ముఖ్యమంత్రిది. నా బలం.. నా బలగం మీరే' అని సీఎం వివరించారు. ఈ ఎన్నికల్లో కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత తనదని సీఎం భరోసా ఇచ్చారు. నాయకులు కార్యకర్తలే తన బలం.. బలగమని, ప్రణాళికా బద్దంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉదయం 7 గంటలకే బస్తీ బాట పట్టాలని అన్నారు. మల్కాజ్ గిరి మోడల్ క్యాంపెయిన్ రాష్ట్రమంతా అనుసరించేలా ఉండాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలోనూ గెలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మధుయాష్కి గౌడ్, మైనంపల్లి హన్మంతరావు, సునీతా మహేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రవిచంద్రను అభినందించిన ఉపరాష్ట్రపతి



**హనుమకొండ,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శాసనసభ్యులు మీ సేవల పట్ల మరింత నమ్మకం కలిగి, విశ్వాసం వ్యక్తం చేస్తూ రాజ్యసభకు తిరిగి ఎన్నుకున్నారని తన సందేశంలో ఛైర్మన్ పేర్కొన్నారు. రాజ్యసభకు తిరిగి ఎన్నికైన తర్వాత ఎంపీ రవిచంద్ర ఛైర్మన్ ధనఖర్ ను బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రవిచంద్రతో ఛైర్మన్ మాట్లాడుతూ 'ఈ ప్రజాస్వామ్య దేవాలయం(పార్లమెంట్)లో అర్థవంతమైన,ఆరోగ్యకరమైన చర్చలు జరిపేందుకు మీ అనుభవం చాలా అవసరం'అని పేర్కొన్నారు.'మీ సమయస్ఫూర్తి,విషయ పరిజ్ఞానం,సమర్థత, వ్యక్తీకరణ పార్లమెంట్ ఔన్నత్యాన్ని మరింత పెంచగలవు'అంటూ మీతో కలిసి పని చేయడానికి తాను ఎదురుచూస్తున్నానని వద్దిరాజుతో ఛైర్మన్ ధనఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తనకు శుభాకాంక్షలు తెలిపిన ఛైర్మన్ జగదీప్ ధనఖర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## 99 శాతం హామీల అమలు బూటకం

(మొదటి పేజీ తరువాయి)



అని చంద్రబాబు పేర్కొన్నారు. 99 శాతం హామీల అమలు అనే జగన్ మాట బూటకమన్నారు. విశ్వసనీయతపై ఆయన కబుర్లు అతిపెద్ద నాటకమన్నారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న జగన్.. ముందుగా గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేశారు.

# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడుతున్నారని వీరంతా మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేకపోవడంతో ప్రచారం చేసులేకపోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇదని మండిపడ్డారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మండిపడ్డారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాలను వాడుకోకుండా చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్ అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేక పోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిందన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు.అంతకుముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆమె అన్నారు. ఎలక్టోరల్ బాండ్లు తీవ్రమైన అంశమని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టే కుట్ర కనిపిస్తోందని, కేంద్రం తీరు సరిగా లేదని, కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారని, కాంగ్రెస్ అకౌంట్లపై ముప్పేట దాడి జరుగుతోందని, అకౌంట్లను ఫ్రీజ్ చేయడమనేది దారుణమైన విషయమని సోనియా గాంధీ మండిపడ్డారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి 56 శాతం నిధులు వస్తే.. కాంగ్రెస్‌కు 11 శాతం ఫండ్స్ మాత్రమే వచ్చాయన్నారు. బీజేపీకి రూ.వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్‌ల వల్ల బీజేపీ భారీగా లాభపడిందన్నారు. తాము ప్రజల నుంచి న్యాయబద్ధంగా సేకరించిన నిధులను ఐటీ ఫ్రీజ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికార పక్షం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని.. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో జరుగుతున్న పరిణామాలు అసాధారణమైనవని, అప్రజాస్వామికమైనవని సోనియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ను అర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రం తీరు సరిగ్గా లేదన్న ఆమె.. కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలిగించాలని కోరారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలహిన పరిచే కుట్రలు జరుగుతున్నా యని చెప్పారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ది పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమని అన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలు ఉండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారు తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తు న్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

# ఆ ఐదు స్థానాలపై బిఆర్ఎస్‌లో ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

అంజయ్య యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ అధినేత మాత్రం కంచర్ల కృష్ణారెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక భువనగిరిలోనూ అదే పరిస్థితి నెలకొంది. భువనగిరి కోసం మొదట మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపు ఖరారు చేసింది. కానీ పైళ్ల కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో మరో అభ్యర్థి కోసం కేసీఆర్ కసరత్తు మొదలుపెట్టారు. ప్రస్తుతం భువనగిరి రేసులో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, దూదిమెట్ల బాలరాజు ఉన్నారు. మరోవైపు సికింద్రాబాద్ నుంచి తలసాని సాయికిరణ్ పోటీకి విముఖత చూపడంతో మరో అభ్యర్థి కోసం బీఆర్ఎస్ అన్వేషణ సాగిస్తోంది. సికింద్రాబాద్ కోసం పద్మారావు, దాసోజు శ్రావణ్, రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి పద్మారావును పోటీ చేసేందుకు బీఆర్ఎస్ ఒప్పిస్తున్నట్లు తెలుస్తోంది.అటు మెదక్ అభ్యర్థిపైనా పీటముడి ఇంకా వీడలేదు. మొదట మెదక్ కోసం ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి పేరును కేసీఆర్ పరిశీలించారని సమాచారం. వెంకట్రామిరెడ్డి పోటీకి ఆసక్తి చూపకపోవడంతో ఒంటేరు ప్రతాపరెడ్డి పేరును అధినేత పరిశీలిస్తున్నారు. అలాగే హైదరాబాదులో పోటీ నామ మాత్రమే కావడంతో మిగిలిన నాలుగు స్థానాలపైనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఒకటి, రెండు రోజుల్లోనే పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉండే అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచార వ్యూహాలను రచిస్తున్నారు. ఇకపోతే మెదక్ సీటు మరింత ప్రతిష్టాత్మకం కావడంతో ఇక్కడ గెలుపు గుర్రాలపై ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమానికి ముందు నుంచి బీఆర్ఎస్ ఇక్కడ గెలుస్తోంది. 2009లో టీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014లో మెదక్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. మళ్లీ ఉప ఎన్నికల్లోనూ, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ కొత్త ప్రభాకర్ రెడ్డి టీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్క మెదక్ తప్ప..మిగతా ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక్కడ సిద్దిపేట నుంచి హరీశ్ రావు, గజ్వేల్ నుంచి కేసీఆర్, దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచారు. మెదక్ లో బీఆర్ఎస్ కు మంచి పట్టు ఉన్నా ప్రస్తుతం లోక్ సభకు పోటీ చేసేందుకు ఎవర్ని బరిలోకి దింపాలనేదానిపై అధిష్టానం తర్జనభర్జనలో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా గెలుస్తామనుకుంటున్న స్థానాన్ని ఎలాగైనా వదులుకోవద్దని బీఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ నుంచి నీలం మధు పేరు వినిపిస్తోంది. బీజేపీ నుంచి రఘునందన్ రావు బరిలో దిగారు. ఇక బీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభకు తాజాగా హరీశ్ రావు లేదా కేసీఆర్ పోటీచేయాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు. కీలక నేతలు బరిలో దిగితే ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే హరీశ్ రావు మెదక్ నుంచి పోటీ చేస్తే పార్టీ క్యాడర్ లో జోష్ వస్తుందంటున్నారు. కేసీఆర్ కూడా హరీశ్ ను పోటీ చేసేందుకు మొగ్గుచూపిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఎవ్వరూ కాదంటే మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేరును కూడా పరిశీలిస్తున్నారు. మొత్తంగా మిగిలిన ఐదు స్థానాల్లో గులాబీ బాస్ ఎవర్ని బరిలోకి దింపుతారో అన్న ఉత్కంఠ కలుగుతోంది. ఇక నాగర్‌కర్నూలులో మాత్రం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ ఖాయమని అంటున్నారు.

## రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపులు

### - సీఆర్పీఎఫ్ భద్రత కల్పించిన కేంద్రం




**హైదరాబాద్,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్):** రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీనిపై ఆయన పోలీసులతో పాటుగా కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కేంద్రం నిఘా వర్గాల ద్వారా దర్యాప్తు జరిపి ఆయనకు భద్రతను కల్పిస్తున్నట్లు వెల్లడించింది. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ప్రస్తుతం థియేటర్స్ లో సందడి చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు ముందే సంచలనంగా మారిన సినిమా రజాకార్. ఈ చిత్రం మార్చి 15న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను బేజీపీ నేత, సినిమా నిర్మాత గూడురు నారాయణ రెడ్డి నిర్మించారు.అయితే ఈ చిత్రాన్ని నిలుపుదలచేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిర్మాత నారాయణ రెడ్డికి బెదిరింపు కాల్స్ చేశారు. తనకు దాదాపు 1,100 బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆయన కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. నారాయణ రెడ్డి ఫిర్యాదుపై వెంటనే కేంద్రం స్పందించింది. ఆయనకు 1o1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. నిఘా వర్గాల ద్వారా తమకు అందిన సమాచారం మేరకు నారాయణ రెడ్డికి 1o1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ విముక్తి పోరాటం నేపథ్యంలో దర్శకుడు యాటా సత్యనారాయణ రజాకార్ చిత్రాన్ని తెరకెక్కించారు. నిజాం కాలంలో హైదరాబాద్ లో జరిగిన దారుణ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించాడు.ఈ సినిమాలో ప్రముఖ యాంకర్ అనసూయ భరద్యాజ్ కీలక పాత్రలో పోషించారు. ఈమెతో పాటుగా బాబీ సింహా, వేదిక, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే, అనుష్యా త్రిపాఠి కీలక పాత్రలు పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ చిత్రం విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల దృష్ట్యా విడుదల కాలేకపోయింది. దీంతో ఈ సినిమాను మార్చి 15న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ సినిమా విడుదలకు ముందే దీన్ని విడుదల ఆపాలని కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు.

## లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు షాక్ ఇచ్చిన కోర్టు

### - ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటుంది. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ మాజీ విద్యాశాఖ మంత్రి అరెస్టు కాగా ప్రస్తుతం ఎమ్మెల్సీ కవిత కూడా అరెస్ట్...




**హైదరాబాద్,మార్చి21(పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటుంది. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ మాజీ విద్యాశాఖ మంత్రి అరెస్టు కాగా ప్రస్తుతం ఎమ్మెల్సీ కవిత కూడా అరెస్ట్ అయి.. ఈడీ కస్టడీలో విచారణను ఎదుర్కొంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో తనని ఈడీ అధికారులు అక్రమంగా అరెస్ట్ చేశారని, సరైన రూల్స్ పాటించలేదని కవిత రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించింది. దీంతో విచారణ జరిపిన కోర్టు.. కవిత వాదనను కొట్టివేసింది. పీఎమ్ఎల్ఏ చట్టంలో సెక్షన్-19ను ఈడీ అధికారులు పాటించారని.. రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్ పాల్ తీర్పు ఇచ్చినట్లు తెలుస్తుంది. అలాగే కవితను సూర్యాస్తమయానికి ముందే అరెస్ట్ చేయడంతో పాటు 24 గంటల్లోపే న్యాయస్థానం ముందు హాజరు పరిచారని కోర్టు పేర్కొంది. కాగా ఇదే కేసులో 9 సార్లు సమన్లు అందుకున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఈడీ విచారణకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే గురువారం కేజ్రీవాల్ తనను అరెస్ట్ చేయకుండా చూడాలని కోర్టును ఆశ్రయించారు.

# వైద్యాధికారులతో సమీక్ష సమావేశం

**వరంగల్, 21 మార్చ్ (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ గారి అధ్యక్షతలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము మీటింగ్ హాల్లో జిల్లాలోని వైద్యాధికారులతో పల్లెదావకాన డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డాక్టర్ కే వెంకటరమణ గారు మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి మూడు పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అందించవలసిన ధనుర్వాతా టీకా, ఐరన్ పోలిక్ యాసిడ్ గోళీలు వివిధ పరీక్షలు నిర్వహించి తగు సేవలు అంది అందించి వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి వారిని మానసికంగా ప్రభుత్వ దావకానలో ప్రసవించేటట్లు వారి కుటుంబానికి, వారికి మానసికంగా సిద్ధం చేసి తల్లి బిడ్డల ఆరోగ్య బాగుండేటట్లు అవగాహన కల్పించాలని తెలిపినారు.ఎవరైనా ప్రభుత్వ దావకానలో ప్రసవాలు పొందినట్లయితే వారికి ఎం సి హెచ్ కిట్టు ఉచితంగా ఇవ్వబడునని తెలిపినారు.కొంతమంది అవగాహన లేకపోవడం వలన ప్రవేటు దావకానక వెళ్లి ఆర్థికంగా నష్టపోయి అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు చేయించుకోవడం మానివేయాలని కోరినారు.ప్రైవేటు ఆసుపత్రులు అనవసరమైన అబార్షన్లు ,సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహిస్తే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు .మరియు జిల్లాలో ప్రతి ప్రైవేటు హాస్పిటల్ ను రిజిస్ట్రేషన్ చేసుకొని నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని తెలుపుతూ, ఎవరైనా గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుందర్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు టీబి పైన అవగాహన చేసుకుని వారికి టీబీ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ దావకానలో ఉచితంగా పరీక్షలు చేయించుకొని వైద్యాధికారులచే అందించే చికిత్సల ద్వారా టీబిని



నయం చేసుకోవడానికి ముందుకు రావాలని కోరినారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధులు అధిక రక్తపోటు, మధుమేహము, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధుల కొరకు 30 సంవత్సరాలు నిండిన వార ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం వారు అందించే ఉచిత సేవలను వినియోగించుకొని ఆర్థికంగా నష్టపోకుండా తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు.తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లో ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేయించుకోవడం వలన వారికి ఉన్న వ్యాధులను సులభంగా గుర్తించడం జరుగుతుంది ,కాబట్టి ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకొని ఆరోగ్య తెలంగాణ దిశగా ముందుకు రావాలని కోరినారు.మరియు ప్రతి పీఎస్సీలో వైద్యాధికారులు అన్ని రకాల సేవలు అందించి ఉత్తమ ఆరోగ్య కేంద్రాలుగా నమోదు చేసుకోవడానికి ఎన్క్వాస్ వారు ప్రతి ప్రాధనలకు ముందు ఉండాలని కోరినారు.డాక్టర్ ప్రకాష్ జిల్లా ఇమినైజేషన్ అధికారి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయసు వరకు వారికి అందించవలసిన వివిధ రకాల వ్యాధి



నిరోధక టీకాలను సమయానుకూలంగా అందించి ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిరంతరం పర్యవేక్షించి వారికి అందించవలసిన సేవలను అందించి , భ్రుత్వం సూచించిన సూచికల మేరకు 100% అమలు చేయాలని తెలిపినారు .ప్రతి పల్లెదావకానలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి ఈ సంజీవిని ద్వారా, వెల్నెస్ ఆక్టివిటీస్ ద్వారా ,సేవలందిస్తూ ప్రభుత్వం అందించే ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరినారు.మరియు మానసికంగా సమస్యలతో బాధపడుతున్న వారికి మన మనకు సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ అందుబాటులో ఉన్నారు కాబట్టి వారి సేవలను ఉపయోగించుకోవాలని కోరినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ ,అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుందర్ సింగ్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సోమాజిగూడ యశోదలో ఆధునిక రోబోటిక్ చికిత్సలు

- విజయవంతంగా మోకాళ్ళ మార్పిడీలు
- రోబోటిక్‌తో 400 పైగా సర్జరీలు
- ప్రముఖ డాక్టర్ దాచేపల్లి సునీల్




**వరంగల్ ప్రతినిధి, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని సోమాజిగూడ యశోద లో ఆధునిక పద్ధతి ద్వారా రోబోటిక్ తో 400కు పైగా మోకాళ్ళ మార్పిడి సర్జరీలు విజయవంతంగా నిర్వహించినట్లు యశోద హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ దాచేపల్లి సునీల్ తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా అశోక కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ.. తాను




(డాక్టర్ సునీల్) సీనియర్ ఆర్థోపెడి రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ (కీ) సర్జన్ గా హైదరాబాద్ యశోద హాస్పటల్ లో సేవలందిస్తున్నానని, నేను గాంధీ మెడికల్ కాలేజీలో విద్య అభ్యసించిన తర్వాత పది సంవత్సరాలు లండన్ లో అత్యధిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగిందని, మరల 2014లో భారతదేశానికి తిరిగి వచ్చి ఇక్కడే సేవలందిస్తున్నానని, ఇప్పటివరకు అన్ని రకాల ఆపరేషన్లు కలిపి 15000 పైగా చేయడం జరిగిందని, నేను చూస్తున్న సేవలను గుర్తించి మాంచెస్టర్ యూకే వారు స్వర్ణ పథకం బహుకరించారన్నారు. ఇప్పుడు మోకాళ్ల అరుగుదలకు, పలు రకాల చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని, అయితే మొదటి రెండు స్టేజీలలోనే ఇంజక్షన్ తీసుకోవచ్చు గానీ, ఆఖరి స్టేజీలలో శస్త్ర చికిత్స పనిచేస్తుందన్నారు. మోకాళ్ళ మార్పిడి అనేది మన ఇండియాలో చాలా సంవత్సరాల నుండి చేస్తున్నామని, ఈ క్రమంలోనే కొత్త కొత్త పద్ధతులు వస్తున్నాయని, దానిలో భాగంగానే రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనేది ఒక కొత్త శస్త్ర చికిత్స, దానిలో వేసే పరికరాలు చాలా మార్పులు ఉంటాయని, మామూలుగా చేతులతో సర్జరీలు చేసినప్పుడు కొన్నిసార్లు దానిలో యాంగిల్స్ తేడా రావచ్చు.. అయితే రోబో తో చేస్తే కచ్చితంగా సరైన కటింగ్ విధానం బాగుంటుంది. ఇప్పుడు మేము చేసే పరికరం, ఇది ప్రపంచంలోనే బెస్ట్ మెటీరియల్, దీనితో ఎక్కువ రోజులు మన్నిక, మరొక శస్త్రచికిత చేయకుండా ఉపయోగపడుతుందన్నారు. అందుకే మేము ఇప్పుడు లేటెస్ట్ పరికరం టెక్నాలజీ తో సర్జరీలు చేస్తున్నామని, ఈ విధానంతో నొప్పి తక్కువగాను కటింగ్ చిన్నదిగా ఉండటం వలన త్వరగా కోలుకుంటున్నారని, దీంతో పేషెంట్స్ కూడా చాలా హ్యాపీగా ఫీలవుతున్నారన్నారు. ఇటీవలే యాదమ్మ, మణెమ్మ ఇద్దరి పేషెంట్లకు మోకాళ్ళ మార్పిడి విజయవంతంగా నిర్వహించినట్లు, ఎప్పటిలాగే వారు తమ పనులను వారే సులువుగా చేసుకుంటున్నట్లు డాక్టర్ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా యాదమ్మ మణెమ్మ మాట్లాడుతూ.. రోబోటిక్ పద్ధతి ద్వారా శస్త్రచికిత్స చేయడం వల్ల చాలా తొందరలో కోలుకున్నామని, తమ పనులు తామే చేసుకుంటున్నామని, ఇంత సులభవతరంగా చేసిన డాక్టర్ సునీల్ కు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైద్యులు, యశోద మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

- అడిషనల్ ఏఎస్‌పి చెన్నయ్య



**మహబూబాబాద్, మార్చి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** అతి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోర్నకల్ లో పోలీస్ సిబ్బంది పారా మిలిటరీ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు కవాతును నిర్వహించారు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బయలుదేరిన కవాతు బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుండి ఎస్సీ బీసీ కాలనీ సుభాష్ట్రీట్ మెయిన్ బజార్ మసీద్ సెంటర్ బ్యాంకు స్ట్రీట్ గాంధీ సెంటర్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు చేరుకుంది ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి చెన్నయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు సమస్య ఆత్మకమైన గ్రామాలను గుర్తించి పోలింగ్ సజావుగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని వివరించారు కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పి తిరుమలరావు డోర్నకల్ సిఐ బంధం ఉపేందర్ రావు బయ్యారం సిఐ రవి డోర్నకల్ ఎస్సై సంతోష్ కుమార్ ఏఎస్ఐ కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర గాయకులు వీరబోయిన ఉపేందర్ యాదవ్ పోలీస్ సిబ్బంది రవి సైదులు కృష్ణ మహిళ పోలీసులు దేవి నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా 56వ డివిజన్ గోపాలపురం బృందకాలని లో ఇటీవల విద్యుత్ షాక్ తో పాలకుర్తి భాగ్యలక్ష్మి మృతి చెందగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ విషయం తెలుసుకుని భాగ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, కృష్ణ రెడ్డి, బుచ్చిరెడ్డి, కుందూకురి పూర్ణ చందర్, స్థానిక 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.




## మీడియా పాయింట్‌ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ఎంసీఎంసీ, మీడియా సెంటర్లు గురువారం ఏర్పాటయ్యాయి. ఎంసీఎంసీ, మీడియా సెంటర్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. ఎంసిఎంసి, మీడియా సెంటర్లలో విధులు నిర్వర్తించే సిబ్బందితోపాటు అక్కడ చేసిన ఏర్పాట్లను గురించి సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జివి భాను ప్రసాద్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించి ఇప్పటివరకు ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అని సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులకు సంబంధించిన సమాచార నివేదికను ఎన్నికల విభాగానికి అందించాలని సూచించారు.

## వరంగల్ పార్లమెంట్ టికెట్ భారతికి కురాకులలకు కేటాయించాలి!

- మహిళా న్యాయవేదిక జిల్లా అధ్యక్షురాలు పబ్బ ఉమా రాజేందర్



**హనుమకొండ, మార్చి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పార్లమెంట్ టికెట్ భారతికి కురాకులకు కేటాయించాలని సామాజిక మహిళా న్యాయవేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు పబ్బ ఉమా రాజేందర్ కాంగ్రెస్ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. హన్మకొండ జిల్లా ముచ్చర్ల నాగారంలో మహిళలతో పబ్బ ఉమాదేవి మాట్లాడుతు కాంగ్రెస్‌మహిళలను ఆకట్టుకోవ డానికి వారి ఓట్లు రాబట్టుకోవడానికి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు పథకం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సీట్లు ఇవ్వడానికి మొఖం చాటేశారు మహిళ ఒట్లుకావాలి కాని సీట్లు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో మహిళా జనాభా దామాషా ప్రకారం ఎన్ని సీట్లు కేటాయించారో తెలుపాలని ఉమా డిమాండ్ చేశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో నైనా పార్లమెంట్ సీటు మహిళకు కేటాయించాలి లేని యెడల కాంగ్రెస్‌కి మహిళలు గుణ పాఠం చెప్పటానికి మహిళలను చైతన్యం చేసి సరియైన తీర్పు చెబుతామని ఉమా రాజేందర్ హెచ్చరించారు. ముచ్చర్ల నాగారం మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన మహ్మద్ అంకుష్

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులో గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి బిజెపిలో చేరిక



**మేడ్చల్ మల్కాజ్గిరి, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**కీసర మండలం పరిధిలోని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి బిఆర్ఎస్ నుండి బీజేపీలో చేరారు.నాగారం బీజేపీ సీనియర్ నాయకులు మాల్ రెడ్డి సతీష్ రెడ్డి,గంధ్ర కమలాకర్, వినయ్ రెడ్డి, అఖిల్ కలిసి బీజేపీ లోకి రావడన్ని స్వాగతిస్తున్నామని వారికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో అందరం కలిసి పార్టీ సిద్ధాంతలకు అనుకూలంగా క్రమశిక్షణతో పని చేద్దాం ప్రజా సమస్యల మీద పోరాటం చేసి ప్రజల సమస్యలను తీర్చుదాం అన్ని అన్నారు. రా బోయే పార్లమెంట్ ఎలక్షన్ లో తప్పకుండ మల్కాజ్గిరి సీటు బిజెపి గెలవాలని అలాగే కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి రావడానికి అందరం కష్టపడి కృషి చేద్దామన్నారు.

## బద్రినారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన జర్నలిస్టు నేతలు.!




**మహబూబాబాద్, మార్చి 21(పిసిడబ్లూ న్యూస్):** పిఆర్ టియు మహబూబాబాద్ జిల్లా అద్యక్షుడు సంకా బద్రీనారాయణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతిచెందడంతో మహబూ బాబాద్‌లో వారి నివాసానికి వెళ్ళి సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పించి.., కుటుంబసభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా సహాయ కార్యదర్శి సుభాని.. తదితరులు ఉన్నారు.

## కుల మతాలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాలు ఏకం కావాలి

**- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**



**చిట్యాల, మార్చి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జాతి వివక్ష నిర్మూలన దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మల్లయ్య మాట్లాడుతూ బహుజనులు ఏకమైతే ఏ పనినైనా సాధించవచ్చు అని తెలిపారు కుల నిర్మూలనకు మహనీయులు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో.అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యాదర్శి గుర్రపు రాజేందర్.మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ మండల నాయకులు కిరణ్ రాజమౌళి ప్రతాప్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ సమావేశం....

**సుల్తానాబాద్, మార్చి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ సమావేశం గురువారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఆర్టీవో గంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ నమోదు కేంద్రాన్ని నిర్వహించి సుల్తానాబాద్ పరిధిలోని మున్సిపాలిటీ అలాగే గ్రామాలలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ దరఖాస్తు ఏప్రిల్ 15 లోపు చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఓటు హక్కు యొక్క విలువను తెలియపరచి ఓటర్ నమోదు శాతాన్ని పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, బి ఎల్ వో లు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం

**- అన్నప్రాసన చేసిన తాసిల్దార్ , ఎంపీడీవో,ఐసిడిఎస్ సూపర్వైజర్**



**టేకుమట్ల, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ అధ్యక్షతన ఏర్పాటు. చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ విజయలక్ష్మి ,ఎంపీడీవో అనిత, హాజరై అన్నప్రసాన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ రాజు మాట్లాడుతూ. గర్భిణి లకు,బాలాంతలకు, కిశోర బాలికలకు ఆకుకూరలు, కూరగాయలు ,ఫ్రూట్స్, పప్పు దినుసులు, గుడ్లు, పాలు తీసుకోవాలని వారికి సూచించారు. మూడు నుండి ఆరు సంవత్సరాలు కలిగిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి. అంగన్వాడి కేంద్రంలో ఆటపాటల తో కలిగిన విద్యను టీచర్స్ బోధిస్తారు. పౌష్టిక ఆహారాన్ని అందిస్తారు తద్వారా పిల్లల శరీరక మానసిక ఎదుగుదలాలను వేగవంతం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీ, బాలాంతలు అంగన్వాడి కేంద్రంలో అందించే ఎగ్స్, పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ గుర్రపు తిరుపతి, గర్భిణీ, బాలంతలు ,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



**హైదరాబాద్, మార్చ్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కో–ఆపరేటివ్ ఛైర్మన్ గా నియమించిందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన నివాసంలో గురువారం కలిసి ముత్తినేని వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. సబ్బండ కులాల సంక్షేమం కోసం పాటుపడుతూ తెలంగాణలో ప్రజా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి కోరిక మేరకు పెరిక (పురగిరి క్షత్రియ) కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్త వికలాంగులు, సమస్త పెరిక కులస్తులు ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తేవాలని అన్నారు. వికలాంగుల, పెరిక కుల సంక్షేమం కోరకు నిరంతరము పని చేయాలని రేవంత్ రెడ్డి సూచించినట్లు వీరయ్య తెలిపారు. ముఖ్యమంత్రి నా మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతలను నిర్వహించి వికలాంగుల సంక్షేమంతో పాటు పెరిక కుల సంక్షేమం కోసం కూడా చిత్తశుద్ధితో కృషి చేస్తానని వీరయ్య తెలిపారు.

## జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఔషధాల పంపిణీ



**సుల్తానాబాద్, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జ్ఞాపక శక్తిని రోగ నిరోధక శక్తిని మేధాశక్తిని పెంపొందించే ఆయుర్వేద ఔషధాన్ని వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ బాలాజీ రావు ప్రారంభించారు.చిన్న జీయర్ వారి ఆశ్రమంలోని ఆయుర్వేద ఆసుపత్రి నుంచి తయారు చేయబడిన ఈ ఔషధం జీరో వయస్సు నుంచి 16 ఏళ్ల వయసు గల పిల్లలకు పంపిణి చేశారు. పరిగడుపున పిల్లలకు ఈ ఔషధం వేయించడం వలన రోగ నిరోధక శక్తి జ్ఞాపకశక్తి మేధాశక్తి పెంపొందించబడుతుందని, ఆలోచనలు మెరుగుపరుస్తాయని, అలాగే మాటలు సక్రమంగా రాని వారికి సహాయపడుతుందని వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్, పోదిల్ల రమేష్ తెలిపారు. అలాగే ఆటిజం నుంచి కాపాడుతుందని, జీర్ణక్రియను పెంపొందిస్తుందని వివరించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున ఈ మందును సేవించాలని పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం 21 నెలల పాటు ఈ ఔషధాన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ ఔషధాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చిన్న జీవ స్వామి మంగళాశాసనతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పున్నమినేని స్వరూప, సాదుల సునిత, సౌమిత్రి శ్రావణ్ కుమార్, రంగాచార్యులు, అల్లాడి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకీ మరో షాక్

**- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు**
**- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి నూకల నరేష్ రెడ్డి**
**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**మరిపెడ, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంకి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి గురువారం సీఎం రేవంత్ రెడ్డి సమీక్షంలో కాంగ్రెస్ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆయనతోపాటు మరికొంద నాయకులు కాంగ్రెస్ లో చేరారు మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు జెడ్పీటీసీ భర్త మురళీధర్ రెడ్డి, మాజీ ఓడిసియంయస్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి, బాలుచౌహాన్, జేఏసీ నాయకులు మెంచు అశోక్, మాజీ సర్పంచులు నూకల అభినవ్ రెడ్డి, బానోత్ రాంలాల్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ పాల్గొన్నారు.

## మీ పిల్లలను గురుకులాల్లో చేర్పించండి

**- విశ్వ విజేతలుగా చూడండి - తెలంగాణ ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6,7,8,9 తరగతులలో దరఖాస్తులు చేసుకోండి - టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**



**హైదరాబాద్, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**గత నెల 29న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ విద్యాలయంలో జనరల్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతి వరకు ఖాళీలుగా మిగిలిన ఉన్న సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయగా అట్టి చేశారని తెలిపారు.సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యా సంస్థలు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సి ఓ ఇ) 2024–25 విద్యా సంవత్సరం కోసం 8 వ తరగతి పూర్తి చేసుకొని 9 వ తరగతి ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సి ఓ ఇ) లలో విద్యార్థినిలకు 80 సీట్లు, విద్యార్థులకు 80 సీట్లు, కరీంనగర్ జిల్లా అలుగునూర్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సిఓఇ)లలో విద్యార్థినీలకు 80 సీట్లు, విద్యార్థులకు 80 రెగ్యులర్ సీట్లు భర్తీ చేయనున్నారనీ, గిరిజన సంక్షేమ గురుకులాలో (ఎస్ఓఇ) viiiవ తరగతి లో ఖమ్మం, పరిగి లో రెగ్యులర్ సీట్లు భర్తీ చేయనున్నారనీ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు.ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ జనరల్ గురుకులాల్లో విడుదలైనటువంటి నోటిఫికేషన్ లో అన్ లైన్ లో విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు తీసుకుని కోరారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఏప్రిల్ 21 శని వారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు.ఈ పోటీ పరీక్షలను ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగాతెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థిపై సంవత్సరానికి ఒక లక్ష 20 వేల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యతోపాటు, మెరుగైన భోజనం, మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాల ఉంటాయని,నీట్, జేఈఈ, దేశ విదేశాల్లో చదివే విధంగా పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారనితెలుపుతూ నిరుపేదలకు తెలంగాణ గురుకులాలు వరమని ఇట్టి గొప్ప అవకాశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు బంగారం భవిష్యత్ కోసం బాటలు వేయాలని కోరారు.

## సీఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా, మార్చి 21(పిసిడబ్ల్యూ న్యూస్):**ఖరీఫ్ 2023–24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30 లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరీఫ్ 2023–24 సి.ఎం. ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు.సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డిటి. సి.ఎస్., రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటి తరం పిల్లలకు డిజిటల్ ఫాస్టింగ్ ఎంతో అవసరం



**ఖమ్మం, మార్చి 21 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**శిశు వాటిక తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించిన శ్రీ రామకృష్ణ విద్యాలయంనేటి పోటీ ప్రపంచంలో పిల్లల చదువుల బాధ్యత కేవలం పాఠశాల దే అన్న భావన లో పిల్లల తల్లిదండ్రులు ఉన్న తరుణం లో ప్రతీ విద్యార్థికి మొదటి గురువులు తమ తల్లిదండ్రులే అని గుర్తు చేస్తూ ఇంట్లో వాళ్ళ భాధ్యత, యే విధముగా వాళ్ళ పిల్లలతో సమయము కేటాయించాలి, పిల్లలను యే విధముగా మొబైల్‌కు దూరం పెట్టాలి అనే అంశాలతో కలిగిన అవగాహన సదస్సు ఘనం గా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా ప్రముఖ శిశు వైద్యులు డాక్టర్ ఎలమంచిలి నాగమణి గారు విచ్చేశారు. ముఖ్య వక్త గా విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర శిశు వాటిక ప్రముఖ్ శ్రీ కోవెల శ్రీనివాసాచార్యులు గారు వ్యవహరించారు.నాగమణి గారు మాట్లాడుతూ పిల్లలకు అందించే ఆహారం పట్ల అవగాహన నేటి తల్లిదండ్రులకు ఉండడం ఎంతో అవసరము అని ఇంద్రధనస్సు లోని రంగుల వలే అన్ని కూరలు తినాలి అని పిల్లలను ప్రోత్సహించాలి అని అన్నారు. మాదక ద్రవ్యాల కంటే కూడా ప్రమధమైనది అంతర్జాలం అని దానికి పిల్లలు వ్యసన పరులు కాకుండ చూసుకోవాలి అని అన్నారు.వక్త శ్రీ కోవెల శ్రీనివాసాచార్యులు గారు మాట్లాడుతూ 2020 గురించి వివరించారు. ఈ సదస్సు లో వారు మాట్లాడుతూ ఫౌండేషనల్ స్థాయి పిల్లలలో మనో వికాసం, బుద్ధి వికాసం, జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, పిల్లల భౌదిక సామర్థ్యాల గురించి ఎన్నో విషయాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లల తలిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి




**సుల్తానాబాద్, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో రిసోర్స్ పర్సన్ మెప్మా సిబ్బంది లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బందితో మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని రుణాలు పొందిన వారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని ఒకసారి అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందే అవకాశం పోతుందని బ్యాంకులో పొందిన రుణాలను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలని అన్నారు. ఇట్టి రుణాలు మర్చి 31 వ తేదీ లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మా లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం సి మౌనిక బ్యాంకు అధికారులు వంశీ ఫాతిమా మెప్మా ఆర్ పిలు పలువురు పాల్గొన్నారు.

# పంటకాల్వలను నాశనంచేస్తున్న రియల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**- లంబాడ న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్**








**ములుగు, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంట కాల్వలను నాశనం చేస్తున్న రియల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సామాజిక లంబాడ న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ డిమాండ్ చేశారు.ములుగు జిల్లాలోని లోకం చెరువు పారకం పొలకంపాయ పంట కాల్వలను చేరిపి వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సామా జిక లంబాడీ న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పాలతియా శ్యామ్ నాయక్ ఆరోపించారు. ములుగు లోని కొంతమంది వర్తక సం ఘం వ్యాపారులు లోకం చెరువు పారకం క్రింద ఉన్న పంట భూములను కొని వాటిని బీడు భూములుగా మార్చేందుకు పంట కాలువలను ధ్వంసం చేశారు. దీనిపై ములుగు తహశీల్దార్ కు కొంతమంది పిర్యాదు చేశారు వర్తక సంఘం వ్యాపారులపై అధికా రులు చర్యలు తీసుకోవడంలో విఫలమైనారని శ్యామ్ నాయక్ ఆవే దన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పంట పొలాలను బీడు భూములుగా మార్చే వారిపై చర్యలు తీసుకొని, బీడు భూములను మార్చటం ఆపివేయాలని శ్యామ్ నాయక్ కోరారు.

# రైతులను అన్ని విధాల ఆదుకుంటాం...

**- తెలంగాణ ఆయిల్ సీడ్, గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి**




**హనుమకొండ ప్రతినిధి, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టం పై అంచనా వేయాలని అధికారులను ఆదేశించారని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్, గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మీడియా పాయింట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 17 సీట్లు కు 17 సాధించి, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. బీఆర్ఎస్-బీజేపీ ప్రభుత్వాలు పదేళ్లపాటు అస్తవ్యస్త విధానాలతో రైతాంగం నడ్డి విరిచారాని జంగా మండిపడ్డారు. గతంలో పదేళ్లుగా ఏనాడు రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ ఇవ్వకుండా కల్వకుంట్ల తారకరామారావు, హరీష్ రావు, దయాకర్ రావు ఇవాళ రాష్ట్రంలో తిరుగుతూ రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. 1400 మంది బిడ్డలు త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్లు కన్ను మిన్ను కనకుండా ప్రజలను మభ్యపెట్టి నేడు పార్లమెంట్ ఎన్నికల కోసం డ్రామాలు మొదలెట్టారని ధ్వజమెత్తారు. గతంలో తాను డీసీసీబీ ఛైర్మన్ గా జిల్లాలో రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ, డ్రిఫ్, ఇరిగేషన్ కు, క్రాప్ లోన్లు, ఇతర రుణాల సహాయం అందించి ఆదుకున్న విషయం జిల్లా ప్రజలకు తెలుసన్నారు. దయాకరరావు నీకు అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పిన సిగ్గు లేకుండా రైతులకు అన్యాయం జరుగుతుందని పెడబొబ్బలు పెడుతున్నావని మండిపడ్డారు. రైతు అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. హనుమకొండ కాళోజీ సెంటర్ వద్ద బహిరంగ చర్చకు వస్తావా.. మీ పార్టీ వస్తుందా అని జంగా సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్‌లో దయాకరరావు తప్పకుండా జైలు కు పోతాడని చెప్పారు. డివిజన్ నాయకులు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, జిల్లా నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు





**సుల్తానాబాద్, మార్చి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగాయి. రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. బాలయ్య కమిటీ వారు ఎమ్మెల్యేలకు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. కళ్యాణ తంతులో భాగంగా మాలమర్చిని నృత్యానికి పలువురు దంపతులు చేసిన అభినయం అందరిని ఆకట్టుకుంది. గురువారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో సుదర్శన హోమం నిర్వహించి అనంతరం కూర్చో విగ్రహాలతో భక్తులు ఆలయ మాడవీధుల గుండా ఊరేగించారు. ఆలయంలో అవిగ్రహాలతో ప్రముఖులు నృత్యాలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి శుక్రవారం చక్రస్నానం పుష్పయాగం కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. భక్తులకు అన్నదానం కూడా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సౌమిత్రి వేణు మాధవ్,శ్రావణ్ కుమార్ కమిటీ చైర్మన్ పల్లా మురళి సదా లక్ష్మి, శరత్,వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్, సునీత, స్వరూప, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య, అర్చకులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మీద అవగాహన ప్రముఖ క్యాన్సర్ డాక్టర్ కంచర్ల హరీష్




**ఖమ్మం, మార్చి 21(పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** క్యాన్సర్ మీద అవగాహన గురించి ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ మరియు హెమటాలజిస్ట్ డాక్టర్ కంచర్ల హరీష్ కంచర్ల హరీష్ ,యశోద హాస్పిటల్ మేనేజర్ శ్రీనాథ్ గారు ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ క్యాన్సర్ వస్తే దాన్ని ఎలా నివారించాలి అని మరియు క్యాన్సర్ కి సంబంధించి ఎలాంటి సదుపాయాలు ,చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయో వారు వివరించారు .క్యాన్సర్ అనేది ఒక నయం కాని జబ్బు అని ,దానిని ఎదుర్కోవటం కష్టమని చాలా మందికి అపోహ ఉన్నదని కానీ ఇప్పుడు ప్రతి దానికి ఆధునికంగా కీమోథెరపీ తో పాటు టార్గెటెడ్ థెరపీ ,ఇమ్యునోథెరపీ లాంటి నూతన వైద్య విధానాలు కనిపెట్టారని ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వైద్యం అందుబాటులో ఉన్నదని ప్రముఖ వైద్యులు తెలిపారు. క్యాన్సర్ రాకుండా ఏమి చేయవచ్చు అని కూడా వారు తెలియజేయడం జరిగింది. ముందుగా చిన్నచిన్న టెస్టుల ద్వారా ప్రాథమిక దశలోనే కాన్సర్ గుర్తించవచ్చని వారు తెలియజేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన తెప్పించి క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలని అప్రమత్తం చేయాలని ,మమ్మోగ్రఫీ ,పాప్ స్మియర్ టెస్ట్స్ ల ద్వారా 40 సవత్సరములు పైబడిన మహిళలో బ్రెస్ట్ క్యాన్సర్ మరియు సర్విక్స్ కన్సర్ లను తొలి దశలోనే పసిగట్టి పూర్తిగా నయం చేయవచ్చని ఆయన వివరించారు. ఇప్పుడు కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నదని వ్యాక్సిన్ వేయడం వల్ల 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా చేయవచ్చు అని తెలిపారు. చాలా వరకు ఆహారపు అలవాట్లు మార్చు కోవాలని ,మద్యం మరియు ధూమపానం అలవాట్లకి దూరం గా ఉండాలని ,శారీరక వ్యాయ మనేది చాలా ముఖ్యమని ఆయన తెలిపారు.

# రంజాన్ పండగ ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం




**పరకాల, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఆర్డిఓ ఆధ్వర్యంలో అన్ని మండలాల ఎమ్మార్వోలు ఉన్న పరకాల నియోజకవర్గ అన్ని మండలాల ముస్లిం సోదరులను రంజాన్ మాసం లో పరకాల నియోజకవర్గ ముస్లిం సోదరులకు సమావేశం ఏర్పాటు చేసి అందులో నియోజకవర్గానికి సంబంధించిన తోఫాలు 1500 అలాగే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ దావతుల గురించి మూడు లక్షలు అన్ని మండలాలు కలిపి కేటాయించామని ఆర్డీవో తెలపడం జరిగింది. పరకాల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో కేటాయించిన తోఫాలు మరియు ఇఫ్తార్ దావత్ కేటాయించిన మూడు లక్షల ఏ మాత్రం సరిపోవని ప్రతి మండలానికి తోపాలు వెయ్యి మరియు ఇఫ్తార్ దావత్ ప్రతి మండలానికి లక్ష రూపాయలు చేయించాలని ముస్లిం సోదరులు నిర్ణయించుకొని ఆర్డిఓ కి అన్ని మండలాల ఎమ్మార్వోలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎండి రంజాన్ అలీ , ఎం డి అద్మతుల్లా హుస్సేన్ పరకాల మజీద్ కమిటీ మహమ్మద్ మహబూబ్ పాషా,ఎండి అజిత్, ఎండి లాలు, సాదిక్ పాషా, ఎండి షకూర్, ఎండి జమాల్, బాబు మియా ఇతరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ఓనర్ వల్ల నా కొడుకు చావు బతుకుల్లో ఉన్నాడు

**- ఓ తల్లి ఆవేదన**



**పరకాల, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా పరకాల పట్టణం వెలమవాడలో నివసిస్తున్న పర్వీన్ కుటుంబం. తమ పెద్ద కొడుకు గౌస్ పాషా గూడెప్పాడు లో ఒక పెట్రోల్ బంకులో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. యజమాన్యం పెట్రోల్ బంక్‌లో ఉన్న డబ్బులను వాడుకున్నాడని చిత్రహింసలు గురిచస్తూ కొట్టడం జరిగిందని తల్లి పర్వీన్ ఆరోపిస్తుంది. దీంతో నా కొడుకు మనస్థాపానికి గురై పురుగుల మందు తాగాడని, ఇప్పుడు ఎంజీఎం హాస్పటల్లో చావు బతుకులో ఉన్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. నా కొడుకుకు ఏమైనా జరగకూడనిది జరిగితే పెట్రోల్ బంకు యజమానిలే బాధ్యత వహించాలని తల్లి పర్వీన్‌గోడునఏడుస్తూఆమె బాధను మీడియాతో వెళ్ళబుచ్చుకుంది.



# శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం


**- అందుకే మోకాళ్లతో నడిచి వెళ్లాను - నటి జాన్వీకపూర్ వెల్లడి**



శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్ కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

# జపాన్‌లో స్వల్ప భూకంపం

**- 28వ ఫ్లోర్‌లో బిక్కుబిక్కుముంటూ రాజమౌళి**



'ఆర్ఆర్ఆర్'స్పెషల్ స్క్రీనింగ్‌లో భాగంగా చిత్ర దర్శకుడు రాజమౌళి ఆయన తనయుడు కార్తికేయ, నిర్మాత శోభూ యార్లగడ్డ ఇటీవల జపాన్‌కు వెళ్లిన సందర్భంలో... వారు బసచేసిన ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూప్రకంపనల వల్ల తాను భయాందోళనలకు గురయ్యానని కార్తికేయ ట్వీట్ చేశారు. భూకంపం అలర్ట్‌కు సంబంధించిన ఫొటో షేర్ చేసిన ఆయన.. జపాన్‌లో ఇప్పుడే భూకంపం వచ్చింది. నేను 28వ ఫ్లోర్‌లో ఉన్నా. భూమి కంపించడం చూసి కొద్ది క్షణాల్లో భూకంపమని అర్థమైంది. నేను చాలా భయపడ్డా. కానీ, నా చుట్టూ ఉన్న జపాన్‌వాసులు ఎలాంటి కంగారు లేకుండా.. ఏదో వర్షం పడుతున్నట్లు ఏమాత్రం చలించలేదని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. స్క్రీనింగ్ అయిపోయింది కదా. ఇండియా వచ్చేయండి, అక్కడ అంతా బాగానే ఉందా అని కామెంట్స్ చేస్తున్నారు. 5.3 తీవ్రతతో గురువారం ఉదయం జపాన్‌లో భూకంపం వచ్చింది. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. దీనిని దర్శకుడు రాజమౌళి తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. మార్చి 18న జపాన్‌లో ఈ సినిమా స్పెషల్ స్క్రీనింగ్ వేశారు. ఈ స్క్రీనింగ్‌లో రాజమౌళి పాల్గొన్నారు. అక్కడి వారు తనపై చూపించిన ప్రేమాభిమానాలను ఉద్దేశించి ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

# సైతాన్ విజయంపై జ్యోతిక ఆనందం




దక్షిణాది కథానాయిక జ్యోతిక 25 ఏళ్ల తర్వాత బాలీవుడ్‌లో చేసిన సినిమా 'సైతాన్'. ఇందులో ఆమెతో పాటు అజయ్‌దేవగణ్ , ఆర్.మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. వికాశ్ భల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 8న విడుదలై మంచి వసూళ్లు రాబడుతోంది. బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల మైలురాయిని అధిగమించిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఈ సినిమా విజయం సందర్భంగా నటి జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రబృందంతో ఉన్న వీడియో షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'శితాన్ అంచనాలు నిజం చేస్తూ విజయం సాధించింది. చిత్రబృందానికి అభినందనలు. కొన్ని సినిమాలు గమ్యస్థానాలు మాత్రమే. కాన్గ ÷తాన్ జ్ఞాపకాలు, సృజనాత్మకత, ప్రతిభ ముఖ్యంగా చిరకాల స్నేహితులతో చేసిన ప్రయాణం. ఇంత గొప్ప చిత్రంలో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. నిర్మాణ సంస్థలు అజయ్‌దేవగణ్ ఫిల్మ్స్, పనోరమా స్టూడియోస్, జియో స్టూడియోస్‌కు కృతజ్ఞతలు అని జ్యోతిక పేర్కొన్నారు. కబీర్(అజయ్ దేవగణ్) తన కుటుంబంతో కలిసి సరదాగా గడిపేందుకు ఫామ్‌హౌస్‌కు వెళ్తాడు. దారి మధ్యలో దాబా వద్ద వనరాజ్ (ఆర్. మాధవన్) పరిచయమవుతాడు. అయితే అదేరోజు రాత్రి కబీర్ ఫామ్‌హౌస్‌కు వచ్చి ఫోన్ ఛార్జింగ్ అయిపోయిందని ఛార్జర్ కావాలని అడుగుతాడు. అలా ఆ ఇంట్లోకి ప్రవేశించిన వనరాజ్, కబీర్ కుమార్తె జాన్వీ(జాంకీ)ని హిప్నటైజ్ చేస్తాడు. అప్పటి నుంచి వనరాజ్ ఏం చెబితే జాన్వీ అదే చేస్తుంది. ఈ వనరాజ్ ఎవరు కబీర్ కుటుంబాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నాడు? అతని బారిన పడిన జాన్వీని కాపాడటానికి కబీర్ కుటుంబం ఏం చేసింది?..తదితర అంశాలతో ఈ సినిమాను తెరకెక్కించారు.

# అల్లు అర్జున్‌కు 25 మిలియన్ల ఫ్యాన్స్ ఫాలోయింగ్



స్టార్ హీరో అల్లు అర్జున్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మామూలుగా లేదు. 'పుష్ప' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ ఐకాన్ స్టార్‌ను కోట్ల మంది ఫాలో అవుతున్నారు. తాజాగా ఇందులో బన్నీ సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. తన ఇన్‌స్టాలో ఫాలోవర్స్ ఏకంగా 25 మిలియన్లకు చేరుకున్నారు. ఇంతమంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న తొలి దక్షిణాది నటుడు అల్లు అర్జున్ కావడం విశేషం. ఆ తర్వాత స్థానంలో విజయ్ దేవరకొండ (21.3 మిలియన్లు), మూడో స్థానంలో రామ్ చరణ్ (20.8) ఉన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ బన్నీ పోస్ట్ పెట్టారు. 'ఎప్పటికీ కృతజ్ఞతలు'అని రాసుకొచ్చారు. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తున్నారు. ఘన విజయాన్ని అందుకుని అవార్డులను సొంతం చేసుకున్న 'పుష్ప'కు సీక్వెల్‌గా 'పుష్ప 2'కు తెరకెక్కుతోంది. రష్మిక కథానాయిక. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. దీని షూటింగ్ యాగంటిలో జరుగుతోంది. అక్కడ హీరోహీరోయిన్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తు న్నారు. భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'మొదటి భాగంతో పోలిస్తే ఈ చిత్రంలో పాత్రలు వాటి మధ్య సంఘర్షణ మరింత బలంగా ఉంటుంది. ముఖ్యంగా పుష్పరాజ్, భన్వర్ సింగ్ షెకావత్‌ల క్యారెక్టరైజేషన్, తెరపై వాటి ఎగ్జిక్యూషన్, వారికి ఎదురయ్యే పరిస్థితులు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ఈ సినిమా తర్వాత చాలా ఆసక్తికర ప్రాజెక్ట్‌లు వరుసలో ఉన్నాయి' అని పేర్కొన్నారు.

# రెండు చిత్రాలను లైన్‌లో పెట్టిన సూర్య

ఈ యేడాది హీరో సూర్య నటించే రెండు చిత్రాలు ప్రేక్షకుల ముందుకురానున్నాయి. వీటిలో ఒకటి 'కంగువ'. చిరుత్తై శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం చివరి దశ నిర్మాణ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈమూవీని జూన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ తర్వాత సుధా కొంగర దర్శకత్వంలో సూర్య నటించే 43వ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'పురనానూరు' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు.సూర్య – సుధ కొంగర కాంబినేషన్‌లో వచ్చిన 'సూరరైపోట్రు' ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాజెక్టు మాత్రం కాస్త ఆలస్యంకానుందని హీరో సూర్య అధికారికంగా వెల్లడించారు. అయినప్పటికీ ఈ యేడాది ఆఖరునాటికి ఈ సినిమా థియేటర్లలోకి వస్తుందని కోలీవుడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ నిర్మాణ పనులు జరుపుకుంటోంది. అలాగే, హిందీలో కూడా సూర్య నటించే 'కర్ణ' ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలన్న ఆలోచనలో సూర్య ఉన్నారు. కాగా.. 'కంగువ' మూవీ టీజర్‌ను మంగళవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ మంచి స్పందనను రాబట్టుకుంటూ.. సినిమాపై క్రేజ్‌ని పెంచేస్తోంది. సూర్య కెరీర్‌లో మరో వైవిధ్య చిత్రంగా ఈ 'కంగువ' నిలుస్తుందనే ఫీల్‌ని ఈ టీజర్ కలిగిస్తోంది. అందుకు నిదర్శనం.. ఈ టీజర్ విడుదలై రెండు రోజులు అవుతున్నా.. ఇంకా టాప్‌లోనే ట్రెండ్ అవుతుండటం.



# రామ్‌చరణ్ మూవీలో విలన్‌గా సంజయ్



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో కొత్త సినిమా బుధవారం పూజా కార్యక్రమాలతో పట్టాలెక్కింది. ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటుడు సంజయ్‌దత్ ప్రతినాయకుడిగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చిత్రబృందం ఆయన్ని సంప్రదించినట్లు సమాచారం. కథ, తన పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండటంతో ఆయన ఓకే అన్నారని కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు, 'కేజీయఫ్ 2', 'లియో'లో సంజయ్ విలన్‌గా కనిపించారు. ఆయా చిత్రాలతో ఆయన తెలుగువారికీ చేరువయ్యారు. ప్రస్తుతం రామ్ నటిస్తోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో కీలకపాత్ర పోషిస్తున్నారు. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఇది సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ కనిపించనున్నారు. శివరాజ్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలుకానుంది. రామ్‌చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' పనుల్లో బిజీగా ఉండగా, 'దేవర' కోసం జాన్వీ వర్క్ చేస్తున్నారు.

# లంబసింగి దివి అందాల ఆరతబోత

తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ ఇంట్లోకి వెళ్లిన తరువాత నటి దివికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. మెగాస్టార్ చిరంజీవి దివికి ప్రసంశలు ఇవ్వటమే కాకుండా, బిగ్ బాస్ షో్గ ÷నైల్ కి ప్రత్యేక అతిధిగా హాజరయి దివికి తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. తాను అన్నమాటకి తిరుగులేదని అందుకు తన సినిమా 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఈమధ్యనే విడుదలైన 'లంబసింగి' అనే సినిమాలో కథానాయిక పాత్ర పోషించింది. ఈ సినిమా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా. ఇందులో దివి ఆ వూర్లో ప్రజలందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సహాయం చేస్తూ, ప్రజల తరపున ప్రశ్నిస్తూ తన తండ్రితో అదే వూర్లో జీవనం సాగించే పాత్ర. అదే వూరికి కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగంలో జాయిన్ అయిన ఒక అబ్బాయి దివిని చూసిన మొదటి క్షణంలోనే ప్రేమించేస్తాడు, ఆమెనే పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె సాధారణ యువతి, ఆమె ఆ వూర్లో ప్రజల కి తన వంతు సాయం చేస్తూ, ముఖ్యంగా వైద్యంలో అక్కడ ఆసుపత్రిలో సేవలు చేస్తూ ఉంటుంది అనుకుంటాడు. ఆ కానిస్టేబుల్ పనిచేస్తున్న ఆ వూరు పోలీసు స్టేషన్‌పై ఒకరోజు నక్సలైట్స్ వచ్చి దాడిచేసి స్టేషన్ లో వున్న తుపాకులను పట్టుకొని పారిపోతారు. అప్పుడు డ్యూటీలో లో ఆ కుర్ర కానిస్టేబుల్ వాళ్లలో దివి ఉండటం చూసి షాకవుతాడు. సాధారణంగా, మామూలుగా కనిపించే యువతీ ఒక నక్సలైట్ అని తెలుసుకొని, అతను ఏమి చేసాడు, చివరికి ఏమైంది అనేది ఆ సినిమా కథాంశం. దివి పాత్రలో రెండు వైవిధ్యమైన కోణాలున్నాయి. ఈ సినిమాలో ఆమె మేకప్ ఏమీ లేకుండా నటించడమే కాకుండా, తన నటనతో అందరినీ మెప్పించింది, ప్రశంశలు కూడా పొందింది. ముఖ్యంగా నక్సలైట్ గా దివి చేసిన పాత్ర అందరినీ మెప్పిస్తుంది.కథానాయిక గా ఎదిగిన దివికి ఈ 'లంబసింగి' సినిమాతో ఇంకా మంచి పాత్రలు వస్తాయని అనుకుంటున్నారు. ఆమె తన సాంఘీక మాధ్యమంలో పెట్టిన తన ఫోటోలు. సాగర తీరంలో తన అందాలను ప్రదర్శిస్తూ వున్న ఫోటోలను ఆమె పోస్ట్ చేసింది. ఆ ఫోటోలకి నెటిజన్స్ కామెంట్స్ కూడా బాగా ఇస్తున్నారు. ఒక నెటిజెన్ అయితే 'దివి లో పుట్టల్సింది దారి తప్పి భువి లో పుట్టినవే నువ్వు' అని ఒక కామెంట్ పెట్టారు. దివి చీరలో తన అందాలను సముద్ర తీరంలో ప్రదర్శించిన ఫోటోలను అభిమానుల కోసం పెట్టారు, అవి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

